# రావెల్లిలో పోషకాహార వారోత్సవాలు

**తూప్రాన్, సెప్టెంబరు 4:** తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని రావెల్లిలో బుధవారం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. రావెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన జాతీయ పోషకాహార వారోత్సవంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఇన్‌చార్జి బాలకృష్ణ, అనిల్‌కుమార్, ఏఎన్ఎం నాగమణి, రావెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజగోపాల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి శ్రీనివాస్ ఉన్నారు.



రావెల్లిలో గర్భిణులకు పోషకాహారం అందజేస్తున్న పౌండేషన్ సభ్యులు

ఆంధ్రజ్యోతి Thu, 05 September 2019
https://epaper.andhrajyothy.com/c/43220093